# పదిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి



- ఎస్ఎస్సి పరీక్షల సన్నద్ధతపై జిల్లా స్థాయి అధికారుల సమావేశం
- విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలి
- అదనపు కలెక్టర్ బి.ఎస్.లత

**నేటి సాక్షి,జగిత్యాల బ్యూరో( రాధారపు నర్సయ్య ):** రాబోయే 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించిన ఎస్ఎస్సి పరీక్షల సన్నద్ధతపై బుధవారం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత ఆధ్వర్యంలో అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత మాట్లాడుతూ.. రాబోయే ఎస్ఎస్సి పరీక్షల నిర్వహణలో అన్ని శాఖలు సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. విద్యుత్ సరఫరా, తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్యం, ఫర్నిచర్ వంటి మౌలిక వసతులు పూర్తి స్థాయిలో ఉండాలని స్పష్టం చేశారు. విద్యార్థుల ఆరోగ్య రక్షణ కోసం వైద్య శాఖ అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన చోట అంబులెన్స్ సదుపాయం అందుబాటులో ఉంచాలని సూచించారు. ఆర్టీసీ శాఖ పరీక్షా రోజుల్లో సమయానికి బస్సులు నడపాలని, పోలీసు శాఖ పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేసి ప్రశాంత వాతావరణం కల్పించాలని పేర్కొన్నారు. ప్రమాదాల నివారణ, అగ్ని ప్రమాదాలపై ఫైర్ అండ్ సేఫ్టీ శాఖ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రశ్నాపత్రాల రవాణా, భద్రత విషయంలో పోస్టల్ శాఖ సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ట్రెజరీ, రెవెన్యూ, పంచాయతీ రాజ్, మున్సిపల్ శాఖలు తమ తమ పరిధిలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసి 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యాన్ని సాధించేందుకు అందరూ కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము, జిల్లా పరీక్షల విభాగం అధికారి నరేందర్, పోలీసు, రెవెన్యూ, వైద్య, ఆర్టీసీ, ట్రెజరీ, ఫైర్ అండ్ సేఫ్టీ, జిల్లా పంచాయతీ, విద్యుత్, పోస్టల్ శాఖల జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# వైటిపిఎస్‌లో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి





**నేటిసాక్షి, మిర్యాలగూడ :** నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలంలోని వీర్లపాలెం గ్రామ శివారులోని యధాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో వైటిపిఎస్ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం శ్రీ శ్రీ సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు స్కైలాబ్ నాయక్, సర్పంచ్ నేనావత్ శ్రావణి నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, భోగ్ బండార్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం వైటీపీఎస్ ఉద్యోగుల సంక్షేమ సంఘం క్యాలెండర్ మరియు డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైటిపిఎస్ ఉద్యోగులు, గిరిజన సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల పట్టణంలో ఘనంగా విజయోత్సవ ర్యాలీ




- కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు
- ర్యాలీకి ముఖ్య అతిథులుగా హాజరైన జువ్వాడి బ్రదర్స్
- విజయోత్సవంలో ఊరేగిన కాంగ్రెస్ జెండాలు

**నేటి సాక్షి, కోరుట్ల( రాధారపు నర్సయ్య ):** కోరుట్ల పట్టణంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత-గంగాధర్ తో పాటు కాంగ్రెస్ కౌన్సిలర్లు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ నాయకత్వంలో పార్టీ శ్రేణులు భారీగా కదం తొక్కాయి. ర్యాలీకి ముఖ్య అతిథులుగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి జువ్వాడి నర్సింగ్ రావు, సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు హాజరయ్యారు. ముందుగా కోరుట్ల పట్టణ వెటర్నరీ కళాశాల ఆవరణలో ఉన్న స్వర్గీయ మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం నుండి నంది చౌక్, కొత్త బస్టాండ్, డైమండ్ హోటల్ మార్గంగా తిరిగి కొత్త బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అక్కడ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి గౌరవం తెలిపారు. ర్యాలీ సందర్భంగా కాంగ్రెస్ జెండాలతో పట్టణం కిక్కిరిసింది. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగ్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతోందన్నారు. ఇటీవల జరిగిన సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాలు గెలుచుకుని కోరుట్ల, మెట్‌పల్లి మున్సిపాలిటీలలో జెండా ఎగరవేసిందన్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని, అందులో భాగంగానే తిరుమల వసంత-గంగాధర్‌ను చైర్‌పర్సన్‌గా ఎంపిక చేశామన్నారు. రాబోయే ఎంపీటీసీ, జెడ్పిటీసీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో గ్రామాల నుండి వచ్చి కౌన్సిలర్ల గెలుపు కోసం శ్రమించిన ప్రతి నాయకుడు, కార్యకర్తకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గెలుపోటములు సహజమని, భవిష్యత్తులో అందరికీ అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత-గంగాధర్, వైస్ చైర్మన్ షాహిద్ ఉల్ అహద్, కౌన్సిలర్లు శీలం జయలక్ష్మీ-వేణుగోపాల్, పుప్పాల ఉమాదేవి-ప్రభాకర్, దాసరి సునీత-రాజశేఖర్, ఎడ్ల జలజ, రమేష్, రెంజర్ల కళ్యాణి, తెద్దు శ్రీజ-విజయ్, ఉమేరా కౌసర్, వాసిద్, సనా సుల్తానా-రిజ్వాన్, మేడిపల్లి శిరీష-శేఖర్ రెడ్డి, చిట్యాల లక్ష్మీనారాయణ, తోట గంగాధర్, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, అబ్దుల్ రహీం, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొంతం రాజం, వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# బాల్క సుమన్‌ని వెంటనే విడుదల చేయాలి

## మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్.

**నేటి సాక్షి వికారాబాద్ :** మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై అక్రమ కేసులు పెట్టి, అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే ఈ అక్రమ అరెస్టులు. అక్రమంగా అరెస్టు చేసిన బాల్క సుమన్ ని వెంటనే విడుదల చేయాలి. కొంతమంది పోలీసులు అధికార పార్టీ కార్యకర్తలుగా వ్యవహరిస్తూ బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులను లక్ష్యంగా చేసుకొని అక్రమ కేసులు పెడుతున్నారు. ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ఇలాంటి వాటిని ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించేది లేదు, పోలీసులు పారదర్శకంగా పనిచేయాలి.



# బీసీ సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** తెలుగు రాష్ట్రాల్లోని బీసీల ఐక్యత, ఆత్మగౌరవం, అధికారమే ధ్యేయంగా భారత చైతన్య యువజన పార్టీ (బీసీవైపీ) అధినేత రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో ఈ నెల 22న అమరావతిలోని నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా ఉన్న పూలే, అంబేడ్కర్-మండల్, కర్పూరీ ప్రాంగణంలో బీసీ సింహ గర్జన నిర్వహించనున్నట్లు పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు బొడ్డు వెంకన్న యాదవ్ ప్రకటించారు. ఈ సందర్భంగా స్థానిక జ్యోతిరావు పూలే భవన్ లో ఈ సభకు సంబంధించిన పోస్టర్లను బుధవారం బిసి సంఘం నాయకులతో కలిసి, ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చి 79 ఏళ్ళు అయిన బీసీలు సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని తెలిపారు. బీసీలు సామాజిక వివక్షకు గురికావడమే కాకుండా, వారిపై దాడులు కూడా జరుగుతున్నాయని, ఈ నేపథ్యంలో బీసీలకు రక్షణ చట్టం తేవాలన్నారు. బీసీ కులాల కార్పొరేషన్లకు నిధులు కేటాయించాలని, వారి అభివృద్ధికి ఖర్చు చేయాలని, బీసీలకు విద్యా, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో మరియు చట్టసభల్లో 44శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. రాజధాని ప్రాంతంలో బీసీ కులాలకు వెయ్యి ఎకరాలు కేటాయించాలని, తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు. బీసీ సింహ గర్జనకు ప్రజలు లక్షలాదిగా తరలివచ్చి, జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు మురళి యాదవ్, సామాజికవేత్త డాక్టర్ రాజు, రాపోలు సత్యనారాయణ, కొండా రాంబాబు, సురేష్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం నాయకుడు బోయపల్లి రవీంద్ర గౌడ్, అనిల్ కుమార్ గౌడ్, దాసరాజు జయరాజ్ ముదిరాజ్, విద్యార్థి నాయకులు వేణుమాధవ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్‌ను కలిసిన తిరందాస్ విష్ణు



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో పట్టణంలోని అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొంది, మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ చైర్మన్ చిలుకూరు సుధాబాలు ను బుధవారం బీఆర్ఎస్ నాయకులు తిరందాస్ విష్ణు మర్యాద పూర్వకంగా కలసి, శుభాకాంక్షలు తెలియజేశారు.

# మానస దేవికి ప్రత్యేక పూజలు



**నేటి సాక్షి, గన్నేరువరం (బుర్ర అంజయ్య గౌడ్):** మండలంలోని గునుకుల కొండాపూర్ సర్పంచ్, బీజేపీ రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ కాసంపేట గ్రామంలోని మానస దేవి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ నాయకత్వంలో కరీంనగర్‌లో కాషాయం జెండా ఎగరవేయడాన్ని పురస్కరించుకుని మొక్కులు తీర్చుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో ముడుపులు చెల్లించి అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను వంద శాతం గ్రౌండింగ్ చేయాలి




**నేటి సాక్షి, జగిత్యాల బ్యూరో:** జగిత్యాల జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వంద శాతం గ్రౌండింగ్ చేసి పనులను వేగవంతం చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజా గౌడ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఇందిరమ్మ ఇండ్లు, తాగునీరు, ఉపాధి హామీ మరియు పన్నుల వసూళ్లపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో మార్క్ అవుట్ చేయని ఇండ్లకు వెంటనే ముగ్గు పోసి పనులు ప్రారంభించాలని, పనులు ప్రారంభించని పక్షంలో రద్దు ప్రతిపాదనలు పంపాలని స్పష్టం చేశారు. ప్రారంభించిన ఇండ్లు త్వరగా బేస్మెంట్ స్థాయికి చేరేలా పర్యవేక్షణ పెంచాలని, స్వచ్ఛ భారత్ మిషన్ కింద మరుగుదొడ్లు మంజూరు చేయాలని సూచించారు. నిధుల కొరత ఉన్న లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా స్వయం సహాయక రుణాలు కల్పించాలని, మార్చి నాటికి వివిధ దశల్లో ఉన్న ఇండ్లను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఇళ్ల నిర్మాణ పురోగతిని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తూ, లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపుల్లో ఆలస్యం కాకుండా చూడాలని ఆదేశించారు. జిల్లాలో ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా పైప్‌లైన్లు, మోటార్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు. అలాగే ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనుల పురోగతిని సమీక్షిస్తూ, కూలీలకు సమయానికి చెల్లింపులు జరిగేలా చూడాలన్నారు. గ్రామ పంచాయతీల్లో పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని, పెండింగ్ బకాయిలపై ప్రత్యేక దృష్టి సారించి లక్ష్యాలను చేరుకోవాలని అధికారులను హెచ్చరించారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ గౌతమ్ రెడ్డి, డీఆర్‌డీవో రఘువరన్, డీపీవో మదన్ మోహన్, వివిధ శాఖల ఈఈలు, డీఈలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు మరియు క్లస్టర్ ఇంచార్జీలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీపై బీజేపీ కత్తి పేదల పొట్టపై రాజకీయ ప్రయోగం!



- ఎంజీఎన్ఆర్ఈజీఏను రద్దు చేసి 'విబి జీ రామ్ జీ-2025' చట్టం తేవాలన్న కుట్ర - డీబీఎఫ్ నేత ఏగొండ స్వామి

**నేటి సాక్షి గజ్వేల్:** పేద ప్రజల జీవనోపాధికి రాజ్యాంగబద్ధమైన హక్కుగా ఉన్న ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పద్ధతిగా నిర్వీర్యం చేస్తోందని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి తీవ్ర ఆరోపణలు చేశారు. గజ్వేల్ మండలం పాతూర్ గ్రామంలోని ఉపాధి హామీ పని ప్రదేశాన్ని బుధవారం సందర్శించిన ఆయన కూలీలతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఉపాధి హామీ చట్టం ప్రకారం సంవత్సరానికి 100 రోజుల పని కల్పించాల్సి ఉండగా, కూలీలకు 50 రోజుల పని కూడా చూపించకుండా వేతనాలను నెలల తరబడి పెండింగ్‌లో ఉంచుతున్నారని మండిపడ్డారు. సగటున 52 రోజుల పని కూడా ఇవ్వలేని ప్రభుత్వం, ఇప్పుడు కొత్త చట్టం పేరుతో 125 రోజుల పని ఇస్తామని చెప్పడం ప్రజలను మభ్యపెట్టడమేనని విమర్శించారు. కూలీలకు పని హక్కును చట్టబద్ధం చేసిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకాన్ని రద్దు చేసి,'విబి- జీ రామ్- జీ-2025 పేరుతో కొత్త చట్టాన్ని తీసుకురావడం ద్వారా కూలీల హక్కులను కుదించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. గత ఐదేళ్లలో లక్షలాది జాబ్ కార్డులను తొలగించడం ద్వారా పేదలను ఉపాధి నుండి దూరం చేశారని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కోట్లాది కూలీల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడి వాటిని రద్దు చేసుకున్నట్లే, కూలీలు కూడా ఐక్య పోరాటంతో తమ హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని, వేతనాలను సకాలంలో చెల్లించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, క్రమశిక్షణను పెంపొందిస్తాయి

- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్



**నేటి సాక్షి రాజేంద్రనగర్:** తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యాల సంఘం (టి ఆర్ ఎస్ ఎం ఏ) రాజేంద్రనగర్ మరియు రంగారెడ్డి జిల్లా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షిక క్రీడల బహుమతుల ప్రధానోత్సవం 2025-26 కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృత కార్యక్రమాలను తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు. క్రీడల వల్ల విద్యార్థుల్లో జట్టుకట్టే తత్వం, నాయకత్వ లక్షణాలు మరియు ఓటమిని స్వీకరించే ధైర్యం అలవడతాయని ఆయన తెలిపారు. సంస్థ విద్యా ప్రమాణాలను పెంచడంతో పాటు ఇలాంటి క్రీడా పోటీలను నిర్వహించడం అభినందనీయమని ఆయన కొనియాడారు. వివిధ క్రీడల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే గారు మెడల్స్ మరియు ప్రశంసా పత్రాలను అందజేశారు. క్రీడల్లో రాణించిన విద్యార్థులు భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జిల్లాకు, రాష్ట్రానికి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు, పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులకు 11 అంకెల గుర్తింపు సంఖ్య తప్పనిసరి

**నేటి సాక్షి చౌడేపల్లి :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వ్యవసాయ పథకాల లబ్ధిని పొందాలంటే రైతులందరూ తప్పనిసరిగా 11 అంకెల ప్రత్యేక గుర్తింపు సంఖ్య (APFR) పొందాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు రైతులకు కీలక సూచనలు జారీ చేసింది. పిఎం-కిసాన్, అన్నదాత సుఖీభవ పథకాలకు ఆధారం: రైతులకు అందే పిఎం-కిసాన్ మరియు అన్నదాత సుఖీభవ వంటి ఆర్థిక సహాయ పథకాలు కొనసాగాలంటే ఈ ప్రత్యేక ఐడి నంబర్ తప్పనిసరి. ఈ నంబర్ లేని పక్షంలో భవిష్యత్తులో అందే పెట్టుబడి సాయం నిలిచిపోయే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. రైతులు తమ పరిధిలోని రైతు సేవా కేంద్రాల (RSK) ఇంచార్జ్‌లను సంప్రదించి ఈ గుర్తింపు సంఖ్యను పొందాలి. నమోదు కోసం రైతులు తమ ఆధార్ కార్డు, భూమి వివరాలు (1బీ), మరియు ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ ఫోన్‌ను వెంట ఉంచుకోవాలి. ఆన్‌లైన్ ప్రక్రియలో భాగంగా వచ్చే ఆధార్ OTP సంబంధిత RSK ఇంచార్జ్‌కు తెలియజేసి, ఐడి నంబర్‌ను సృష్టించుకోవాలి. రైతులందరూ 2026 ఫిబ్రవరి 25వ తేదీ లోపు ఈ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఎక్కడ ఉన్నా సరే, తమ ఆధార్ నంబర్ ద్వారా సంబంధిత అధికారులను సంప్రదించి ఈ యూనిక్ ఐడిని వెంటనే తీసుకోవాలని అధికారులు కోరుతున్నారు. వ్యవసాయం మరియు అనుబంధ శాఖల పథకాల ప్రయోజనాల కోసం ఈ వారంలోనే ఈ ప్రక్రియను పూర్తి చేయాలని రైతులను కోరడమైనది.

## "మూడు కోట్ల మాయగాడు ఎవరు? గజ్వేల్‌లో బీజేపీ బాంబు!"



- "ఆధారాలు చూపౌ లేకపోతే క్షమాపణ చెప్పు" - ప్రతాప్ రెడ్డికి బీజేపీ బహిరంగ సవాల్
- ఎంపీపై ఆరోపణలు నిరాధారమని మండిపడ్డ నేతలు

**నేటి సాక్షి గజ్వేల్:** గజ్వేల్ రాజకీయాలు మరోసారి ఉత్కంఠకు దారితీశాయి. సిద్దిపేట జిల్లా బీజేపీ అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజు, గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్ సంయుక్తంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో వంటేరు ప్రతాప్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు పై చేసిన ఆరోపణలు పూర్తిగా అసత్యమని వారు స్పష్టం చేశారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఎంపీపై బురద జల్లే ప్రయత్నం రాజకీయ దివాళాతనమని ధ్వజమెత్తారు. తూప్రాన్ మున్సిపాలిటీలో గెలిచిన బీజేపీ కౌన్సిలర్లను డబ్బులతో కొనుగోలు చేశారనే ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. "మూడు కోట్ల రూపాయలు ఇచ్చారని చెబుతున్నావు అయితే ఆధారాలు ఎక్కడ?" అంటూ బహిరంగ సవాల్ విసిరారు. ఆధారాలు లేకపోతే వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రతాప్ రెడ్డి గత రాజకీయ ప్రస్థానాన్ని ప్రస్తావిస్తూ పార్టీ మార్పులు, డబ్బు ఆరోపణలపై ముందుగా సమాధానం చెప్పాలని అన్నారు. గత ఎన్నికల సమయంలో హరీష్ రావు, కె. చంద్రశేఖర్ రావు పేర్లను ప్రస్తావిస్తూ చేసిన వ్యాఖ్యలను గుర్తుచేశారు. రాజకీయంగా లాభం కోసం ఆరోపణలు చేయడం గజ్వేల్ ప్రజలు సహించరని హెచ్చరించారు. "కోట మైసమ్మ ఆలయంలో ప్రమాణం చేయడానికి సిద్ధమా?" అంటూ మరోసారి సవాల్ విసిరిన బీజేపీ నేతలు, నిరాధార ఆరోపణలు కొనసాగితే గజ్వేల్ ప్రజలే తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, బీజేపీ కౌన్సిలర్ రొట్టెల శ్రీనివాస్, ఏల్కటి సురేష్, టెలికం బోర్డు మెంబర్ కమ్మరి శ్రీనివాస్, నాయిని సందీప్ ,వెంకట్ రెడ్డి, జిల్లా నాయకులు మరియు పలువురు స్థానిక నేతలు పాల్గొన్నారు. గజ్వేల్ రాజకీయాల్లో ఈ తాజా పరిణామాలు మరింత ఉద్రిక్తతకు దారితీసే సూచనలు కనిపిస్తున్నాయి.

## మానవత్వం పరిమళించినవేల

### స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక చేయూత



**నేటి సాక్షి, మంచిర్యాల:** చెన్నూరు కలిసి మెలిసి చదువుకుని, మొన్నటి వరకు తమలో ఒకడిగా ఉన్న తమ స్నేహితుడు అనారోగ్యంతో మరణించడంతో స్నేహబంధం అ కుటుంబానికి అండగా నిలిచింది. మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలంలోని నాగాపూర్ గ్రామానికి చెందిన బండారి రాజబాపు అనారోగ్యంతో మరణించాడు తన స్నేహితుడు ఆర్థికంగ్గా ఇబందిలో ఉన్నవిషయం తెలుసుకున్న రాజాబాపు చిన్ననాటి స్నేహితులు ఆ కుటుంబాన్ని పరమార్శించారు. అనంతరం 50 కేజీల బియ్యం తో పాటు, రాజబాపు కూతురిపేరుమీద 50,000. రూపాయలు డిపాసిట్ చేసి, డిపాసిట్ బాండు పేపర్ ను అందించారు.

## మరికల్లో రైతులకు ఘన సన్మానం



**నేటి సాక్షి,నారాయణపేట(ఇమామ్ సాబ్ ):** నారాయణపేట జిల్లాలోని మరికల్ గ్రోమోర్ సెంటర్ వారు సేంద్రియ ఎరువులు వాడండి భూమి సారవంతం అవుతుంది. బుధవారం మరికల్ మండల కేంద్రంలో భూ ఔషద్ ఎరువు లాంటి మందు వాడండి రైతులకు చెప్తూ రైతులకు అవగాహన కల్పిస్తూ రైతు గౌని శ్రీనివాస్ గారికి రైతులకు సన్మానం చేసి కేక్ కట్ చేసి రైతులందరికీ టిఫిన్ బాక్స్ గిఫ్ట్ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గౌని శ్రీనివాస్ రైతు మాట్లాడుతూ రైతులు సేంద్రియ ఎరువులు వాడాలి ఎక్కువగా యూరియా వాడకండి రైతులు ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. అదేవిధంగా మరికల్ గ్రోమోర్ సెంటర్ వారికి రైతుల తరపు నుండి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఆర్థిక సహాయం



**నేటి సాక్షి, నారాయణపేట, (ఇమామ్ సాబ్ ):** పేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని పెద్దచింతకుంట గ్రామంలో బుధవారం నాడు గ్రామానికి చెందిన బ్యాగరి మణెమ్మ మరణించిన్నారు.మణెమ్మ పార్థివదేహాని సందర్శించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సూర్య చంద్ర ఫౌండేషన్ అధినేత ఏ స్. సూర్యమోహన్ రెడ్డి, కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సహాయంగా రూ,5000 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ భర్త కుర్మన్న ,ఉప సర్పంచ్ సాకాలి రాజు గ్రామ కాంగ్రెస్ నాయకులు డి సోమిరెడ్డి, డి.రామిరెడ్డి, కావలి మాసన్న రాతిభయి శ్రీను, బ్యాగరి రాము. కాంగ్రెస్ కార్యకర్తలు పరామర్శించినారు.

## పంచాయతీల ఆస్తుల సంరక్షణ



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి:** పంచాయతీలకు సంబంధించిన ఆస్తుల సంరక్షణను బాధ్యతాయుతంగా చేపట్టాలని ఎంపీడీవో లీలా మాధవి అన్నారు. బుధవారం స్థానిక కార్యాలయంలో పంచాయితీ భూముల సంరక్షణ పై మండలంలోని విఆర్వోలు పంచాయతీ కార్యదర్శులు సర్వేయర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా ఎంపీడీవో లీల మాధవి ప్రసంగిస్తూ పంచాయతీ గ్రామాల్లో ప్రభుత్వ గ్రామ కంఠం వంటి భూములను గుర్తించి పార్టీ సంరక్షణకు తగు చర్యలు తీసుకోవాలన్నారు ,ముఖ్యంగా లేఅవుట్లు వేసే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు .పంచాయతీలకు సంబంధించిన రహదారులు కాలువలు వంటివి ఎవరైనా ఆక్రమిస్తే వాటిని తొలగించేందుకు ముందుకు రావాలన్నారు ,రెవెన్యూ పంచాయతీ సమన్వయంతో భూముల సంరక్షణ సమగ్రంగా చేపట్టాలని పిలుపునిచ్చారు .అనంతరం పంచాయతీలకు సంబంధించిన కమిటీలు మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె అన్నారు ,ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మహేష్ రెవెన్యూ పంచాయతీ అధికారులు పాల్గొన్నారు

## అభివృద్ధికి కష్టపడితే కష్టాలేనా?

"వాటా ఇస్తేనే బిల్లులు" ఆరోపణలు

వాటర్ ట్యాంక్ ఎక్కిన మాజీ సర్పంచ్



**నేటి సాక్షి గజ్వేల్:** సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలంలోని పెద్ద ఆరెపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్‌కు బిల్లులు విడుదల చేయడంలో అధికారుల నిర్లక్ష్యం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. గ్రామాభివృద్ధి పనుల కోసం స్వంత నిధుల నుంచి రూ. 3.50 లక్షలు ఖర్చు చేశానని, అయినా ఇప్పటివరకు బిల్లులు చెల్లించలేదని మాజీ సర్పంచ్ కరుణాకర్ ఆరోపించారు. ప్రభుత్వం మంజూరు చేసిన 15వ ఫైనాన్స్ నిధులు విడుదలైనప్పటికీ, తమకు రావాల్సిన బిల్లులు ఇవ్వాలంటే "వాటా" ఇవ్వాలని కొందరు అధికారులు ఒత్తిడి చేస్తున్నారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. పలుమార్లు కార్యాలయాల చుట్టూ తిరిగినా స్పందన లేకపోవడంతో ఆవేదనకు గురైన కరుణాకర్ వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ ఘటనతో గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఘటనాస్థలికి చేరుకుని ఆయనను కిందకు దిగేలా ప్రయత్నాలు చేపట్టారు. తనకు రావాల్సిన బిల్లులు వెంటనే విడుదల చేయాలని కరుణాకర్ డిమాండ్ చేస్తున్నారు. మాజీ సర్పంచులకు బిల్లుల చెల్లింపుల విషయంలో అధికారుల నిర్లక్ష్యం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిధుల వినియోగంపై పారదర్శకత ఉండాలని, బాధ్యత గల అధికారులు స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.





# వాట్ ఈజ్ దిస్.? 'చుక్కీ బాబాయ్!?

## (..ఏందిదీ.. ఎందుకిలా చేశావ్!)



### మెట్‌పల్లి బీజేపీలో కలకలం

- 'పార్టీ ద్రోహి' అనే ఆరోపణలతో ఖట్టర్ కార్యకర్తల ఆవేదన
- రూ.రెండున్నర కోట్లకు అమ్ముడు పోయాడని ఆరోపణ
- కొన్నేళ్లు 'సోషల్‌మీడియా' చూడొద్దని.. రాజీనామా చేసి మళ్లీ పోటీ చేయాలని సూచన
- విప్ జారీ, సస్పెన్షన్.. జిల్లా అధ్యక్షుడిపై దాడి.. పార్టీ ప్రక్షాళన కోరుతున్న కేడర్

'వాట్ ఈజ్ దిస్ నాన్సెన్స్' 'చుక్కీ బాబాయ్'! ఇది నువ్వే నా? కరుడుగట్టిన కాషాయానికి బ్రాండ్ అంబాసిడర్‌వి.. ట్రెండ్ సెట్టర్‌వి.. నీ కంటి చూపుతో 'మెట్‌పల్లి' యంగ్ తరంగ్‌ని శాసించినోడివి.. ఛోటా-మోటా పోరగాండ్ల నుంచి మొదలుకొని, బడా స్థాయి నేతల వరకు నిన్ను తన సొంత చిన్నాన్నను పిలిచినట్టు 'చుక్కి బాబాయ్' అని ప్రేమగా.. ఆప్యాయంగా పిలుచుకుంటారు! బీజేపీలో ఓ మంచి కుటుంబ సభ్యుడసుంటి నేతవు.. నువ్ క్రాస్ ఓట్ వేసుడేందీ? నీ సొంత పార్టీకి 'కట్టప్పలా వెన్నుపోటు' పొడుసుడేందీ? సమజైపాడైతలేదు.! ఇదేదో.. నాకు దక్కనిది.. ఇంకెవ్వడికీ దక్కొద్దని చేసినవా ఏందీ? లేక నీ పార్టీ వాళ్లు 'సోషల్ మీడియా'లో నువ్వో రూ.50లక్షలు.. యాదగిరి సార్ రూ.50 లక్షలు.. డాక్టర్ రఘు సార్ రూ.50 లక్షలు తీసుకుని, ప్లానింగ్ ప్రకారమే లాస్ట్ మూమెంట్‌లో 'పిన్ని'తో కాంగ్రెస్‌కు 'చేయెత్తి' జై కొట్టించినవని 'బయట టాకు'.! నిజమేనా బాబాయ్? లేదా? మీ బీజేపీ వాళ్లే 'వాట్సాప్ గ్రూప్'లలో రూ.రెండున్నర కోట్లకు అమ్ముడు పోయాడని 'డిస్కస్' పెట్టిండ్రు.! ఇది నిజమా? ఏంది బాబాయ్.. ఒక్కసారిగా.. ఇంత పెద్ద బాంబు పేల్చినవ్? ఒక్కసారి నువ్వు.. మూడు సార్లు పిన్నిని 'కౌన్సిలర్'గా గెల్సినవ్.. గెలిపిచ్చినవ్.! ఇక నెక్స్ట్ టైం గెలిచి ఛైర్మన్ కాలేననుకుంటివా? అసలు ఛాన్స్ నీ దాకా రాదనుకుంటివా? నీవు బలపడితే 'ఎమ్మెల్యే' అంతటోడివి ఐతుంటివి.. అంత పెద్దగా మేమ్ ఊహించుకుంటే.. నువేందే.. సోషల్ మీడియాలో 'మీమ్' ఐపోతివీ? ఇదంతా.. పుసుక్కున మీ పార్టీలో కొందరు 'నువు గిచ్చినట్టు చేయి.. నేను నొచ్చినట్టు ఏడుస్తా'.. అన్నసుంటి గేమ్ ఐతే కాదు గదా? నిజం చెప్పు బాబాయ్.!?".. అంటూ కోరుట్ల నియోజకవర్గంలోని ప్రతీ సగటు బీజేపీ కార్యకర్త మనసులో మెదులుతున్న.. నోటి నుండి బూతుల రూపంలో కురుస్తున్న వర్షపు చినుకులసుంటి మాటలివి.

- నేటి సాక్షి, మెట్‌పల్లి (రాధారపు నర్సయ్య):



### కలకలం రేపుతోన్న మెసేజ్‌లు

కోరుట్ల నియోజకవర్గంలో బీజేపీ అంతర్గత వ్యవహారాలు తీవ్ర చర్చకు దారితీశాయి. పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించారనే ఆరోపణలతో 'చెట్లపల్లి సుఖేందర్ గౌడ్ అలియాస్ చుక్కి బాబాయ్' గా పిలువబడే ఖట్టర్ బిజెపి నేతపై హిందుత్వవాదులు, బీజేపీ కార్యకర్తలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు 30 ఏళ్ల పాటు ప్రజల్లో బీజేపీ భావజాలాన్ని బలంగా నిలబెట్టేందుకు శ్రమించిన పార్టీకి ఒక్క క్షణంలో నష్టం కలిగించారని ఆరోపిస్తూ సోషల్ మీడియా వేదికగా కుప్పలుతెప్పలుగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### కన్నతల్లి లాంటి పార్టీకి ద్రోహం'

మెట్‌పల్లి.. ఇబ్రహీంపట్నం.. మల్లాపూర్.. కోరుట్ల ప్రాంతాల్లో ప్రతి పార్టీ వారితో ఆప్యాయంగా కలిసిపోయి పాతికేళ్లుగా 'చుక్కిబాబాయ్'గా పిలిపించుకున్న నాయకుడు సుఖేందర్ ఇలాంటి నిర్ణయం తీసుకోవడం నమ్మశక్యంగా లేదని కార్యకర్తలు వాపోతున్నారు. ఇన్నేళ్లుగా సంపాదించుకున్న పేరుప్రతిష్ఠలు ఒక్కసారిగా కుప్పకూలిపోయాయని, ప్రజల్లో పరువు దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు కార్యకర్తలు ఆయన తక్షణమే కౌన్సిలర్ పదవికి రాజీనామా చేసి తిరిగి ప్రజాభిప్రాయాన్ని ఎదుర్కోవాలని సవాల్ విసురుతున్నారు.






### 'విప్' జారీ అయినప్పటికీ విరుద్ధ ఓటు.?

రాష్ట్ర అధ్యక్షుడు అప్పటికే విప్ జారీ చేశారని, పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా వ్యవహరించడం క్రమశిక్షణా విరుద్ధమని స్థానిక నాయకులు పేర్కొంటున్నారు. 'పైనుంచి పెద్దల అనుమతి లేకుండా ఇలాంటి చర్యలు జరగవు' అనే వాదన కూడా వినిపిస్తోంది. ఈ పరిణామాలపై అధిష్ఠానం స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని కేడర్ డిమాండ్ చేస్తోంది.

### బీజేపీ జిల్లా అధ్యక్షుడిపై దాడి

బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబుపై జరిగిన 'కౌన్సిలర్లు-కార్యకర్తల' దాడి ఘటన కూడా వివాదానికి దారితీసింది. పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేసిన వారిపై కాకుండా, విషయాన్ని మళ్లించేందుకు దాడి జరిపించారని కొందరు ఆరోపిస్తున్నారు. దాడి చేసినవారు సంబంధిత నాయకుడి అనుచరులేనని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అయితే ఈ ఆరోపణలపై అధికారిక స్పష్టత రావాల్సి ఉంది.

### సస్పెన్షన్ డిమాండ్ - జీవితకాల నిషేధం కోరుతున్న వర్గం

సంబంధిత నాయకుడిపై కేవలం ఆరు సంవత్సరాల సస్పెన్షన్ సరిపోదని, జీవితకాల నిషేధం విధించాలని ఖట్టర్ కార్యకర్తలు కోరుతున్నారు. పార్టీకి, భావజాలానికి నష్టం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోకపోతే కేడర్ నమ్మకం దెబ్బతింటుందని హెచ్చరిస్తున్నారు.

### డబ్బు రాజకీయాలా? సిద్ధాంతాల రాజకీయాలా?

డబ్బు ప్రలోభాలకు లోనై పార్టీకి అన్యాయం చేశారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. డబ్బు కోసం రాజకీయ నైతికతను పక్కన పెట్టడం వల్ల సమాజంలో గౌరవం కోల్పోతారని కార్యకర్తలు వ్యాఖ్యానిస్తున్నారు. 'ఆత్మాభిమానం, నీతి, నిజాయితీ ఉన్న నాయకుడికే బీజేపీలో స్థానం ఉంటుంది'అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### పార్టీ భవిష్యత్తుపై ఆందోళన.!

ఈ పరిణామాలు సాధారణ బీజేపీ అభిమానికి తీవ్ర నిరాశ కలిగిస్తున్నాయని పలువురు పేర్కొంటున్నారు. హిందూ సమాజం, పార్టీ భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రత్యర్థి పార్టీలకు ఇది ఆయుధంగా మారే అవకాశముందని, ప్రజల్లో చైతన్యం తీసుకురావడం కోసం మళ్లీ కృషి చేయాల్సిన అవసరం ఉందని కేడర్ భావిస్తోంది.

### అత్యధిక వార్డులు.. కానీ చైర్మన్ పదవి కాంగ్రెస్‌కు!

మెట్‌పల్లి మున్సిపాలిటీలో బీజేపీ 10 వార్డులు గెలిచింది (కాంగ్రెస్-6, బీఆర్ఎస్-6, ఇండిపెండెంట్లు-4). అయితే చైర్మన్ ఎన్నికల్లో పార్టీ విప్ జారీ అయినప్పటికీ, 18వ వార్డు కౌన్సిలర్ చెట్లపల్లి మీనా-సుఖేందర్ గౌడ్ కాంగ్రెస్ అభ్యర్థి మైలారపు లింబాద్రికి ఓటు వేసింది. దీంతో చైర్మన్ పదవి కాంగ్రెస్‌కు, వైస్ చైర్మన్‌గా కూడా కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నికయ్యారు. ఈ క్రాస్ వోటింగ్ వల్లే పార్టీకి పీఠం చేజారిందని కార్యకర్తలు ఆరోపిస్తున్నారు.

### విప్ జారీలో ఆలస్యం.. జిల్లా అధ్యక్షుడిపై దాడి

కౌన్సిలర్లు, కార్యకర్తలు జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబుపై విప్ పత్రాలు సకాలంలో జారీ చేయకపోవడం, నిర్లక్ష్యం చూపడం వల్లే ఇది జరిగిందని ఆరోపిస్తున్నారు. దీంతో ఆయన ఇంటిపై దాడి జరిగింది - ఫర్నిచర్ ధ్వంసం, గొంతు పట్టుకుని లాగడం, వాగ్వాదాలు, గొడవలు. పోలీసులు వచ్చి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. దాడి చేసినవారంతా సొంత పార్టీ కార్యకర్తలు, కౌన్సిలర్లే కావడం విశేషం.!



### హిందువుల పార్టీకి ద్రోహం.. 30 ఏళ్ల కష్టం నాశనం

బీజేపీ పార్టీ హిందువుల పార్టీ, హిందువుల పక్షాన కొట్లాడే పార్టీ అని ప్రజలకు అర్థమయ్యేలా చెప్పి, ఓట్ల రూపంలో రావడానికి దాదాపు 30 ఏండ్లు పట్టింది. దాన్ని ఒక్క క్షణంలో నాశనం చేశాడని.. కరుడుగట్టిన హిందుత్వవాదులు, ఖట్టర్ బీజేపీ కార్యకర్తలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోరుట్ల నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి పార్టీ వారితో ఆప్యాయంగా కలిసుంటూ 'చుక్కిబాబాయ్' అని ప్రేమతో పిలిపించుకునే వ్యక్తి ఇలా కన్నతల్లి లాంటి పార్టీకి ద్రోహం చేశాడంటే ఇప్పటికీ నమ్మలేకపోతున్నాం. ఇన్ని సంవత్సరాలుగా సంపాదించుకున్న పేరుప్రతిష్టలు ఒక్కసారిగా తప్పుడు నిర్ణయంతో పేకమేడలా కుప్పకూలిపోయాయి. దయచేసి కొన్నిరోజులు సోషల్ మీడియా చూడకండి.. నిన్నటిదాకా ప్రేమతో పిలిచిన నోటితోనే ఇప్పుడు నోటికొచ్చినట్లు దుమ్మెత్తిపోస్తున్నారు.. మీరు భరించలేరు.! రాష్ట్రవ్యాప్తంగా మీ పరువు సర్వనాశనమైంది. జీవితకాలంలో తిరిగి ఎవరూ నమ్మరని సోషల్ మీడియాలో 'మీమ్స్' ద్వారా వైరలవుతున్నాయి.

### అధిష్టానం చర్యలు.. జీవితకాల సస్పెన్షన్ డిమాండ్.!

పార్టీ అధిష్టానం చెట్లపల్లి మీనా, ఆమె భర్త చెట్లపల్లి సుఖేందర్ గౌడ్‌లను 6 ఏళ్ల సస్పెన్షన్‌కు గురిచేసింది. అయితే కార్యకర్తలు ఇది సరిపోదని, జీవితకాల సస్పెన్షన్ కావాలని డిమాండ్ చేస్తున్నారు. ఇది ఒకరి పని కాదు.. పైనుంచి పెద్దలు చెప్పకుండా ఏమీ జరగదు. మేకవన్నె తోడేళ్లు ఇంకా చాలమంది ఉన్నారు మెట్‌పల్లి బీజేపీలో.. ఫస్ట్ పార్టీని ప్రక్షాళన చేయండి అధిష్టానం పెద్దలూ.. అంటూ ఆ మెసేజ్ లు పెడుతున్నారు. పార్టీకి అన్యాయం చేసింది ఒకడు.. ఆ ఒక్కడే జిల్లా అధ్యక్షుడు యాదగిరిపై దాడి చేపించి విషయాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశాడని.. దాడి చేసినవారు అందరూ అతనికి సంబంధించిన అనుచరులే అంటూ ఆ మెసేజ్ ల్లో ఆరోపిస్తున్నారు. నిజంగా దాడి చేయాలంటే పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేసిన వారి ఇంటిమీదికి వెళ్లాలి కదా..? సీన్ రివర్స్ చేశారని అనుమానం వ్యక్తం చేసారు.


### పార్టీ భవిష్యత్తు, హిందూ సమాజంపై భయాందోళన.!

ఈ ఘటనలతో నమ్మకమే నమ్మకం మీద చచ్చిపోతుంది. రాజకీయం అంటేనే విరక్తి కలుగుతుంది. ఏమైపోతుంది ఈ హిందూ సమాజం.. రానున్న రోజుల్లో బీజేపికి ఏమైపోతుందో భయమేస్తోంది. ఎదురు పార్టీ వాళ్లు సంకలు కొట్టుకుంటూ సంబరపడిపోతున్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి చాలా యుగం పట్టొచ్చు. డబ్బు కోసం ఈ నాటకం.. డబ్బు చివరికి అదోగతి పాలు చేసింది. వార్డు వార్డు సభ్యులు మీకు విలువ లేకుండా చేశారు. నమ్ముకున్న ఓటర్లు విశ్వాసం కోల్పోయారు. సమాజంలో గౌరవ మర్యాద తెలుపుతుంది.. మార్చుకున్నా ఎక్కడా విలువ దక్కదు. నిజాయితీగా పనిచేసే నాయకుడికే పేరు, విజయం, ప్రజల గుండెల్లో స్థానం ఉంటుంది. ఆత్మాభిమానం చంపుకొని పార్టీ భావజాలాన్ని, దేశభక్తిని, నీతి నిజాయితీగా ఉన్నవారికే బీజేపీలో స్థానం ఉంటుంది. లేకుండా ఇలాంటి పనులు జరుగుతున్నాయి. ఈ ఘటన తెలంగాణ బీజేపీలో అంతర్గత విభేదాలను బయటపెట్టింది. అధిష్టానం ఎలాంటి కఠిన చర్యలు తీసుకుంటుందో ఇప్పుడు చూడాలి

## టోటల్ ఉదంతం వెనుక.. 'పొన్నం' స్కెచ్.?

కాంగ్రెస్ పార్టీ ఛైర్మన్ అభ్యర్థి 'మైలారపు లింబాద్రి'కి.. అనూహ్యంగా 'క్రాస్ ఓటు' వేసింది 'బిజెపి కౌన్సిలర్ 'చెట్లపల్లి మీనా-సుఖేందర్ గౌడ్' అయినప్పటికీ.. వేయించింది మాత్రం మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్..ఆదేశాలిచ్చింది టి-పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్..మధు యాష్కి గౌడ్ ల లాబీయింగ్ అయ్యుంటుందని మెట్ పల్లి.. కోరుట్ల మున్సిపల్ ప్రజలు ముచ్చటించుకుంటున్నారు. ఎందుకంటే వీళ్లందరూ 'గౌడ్'లు కాబట్టి.! అని అనుకుంటున్నారు.ప్రభాకర్ గౌడ్ శాసించాడు.. సుఖేందర్ గౌడ్ పాటించాడని 'బయట టాకు'.! అంతెందుకు ఇదంతా ముందునుంచే జరుగుతున్న 'స్కెచ్' లాగుందనీ.. 'ఛైర్ పర్సన్' అభ్యర్థి ధర్మపురి స్వరూప-వేణుగోపాల్ ను అనుకున్నందునే..తనను వ్యూహాత్మకంగా పక్కనబెట్టినందునే ఇదంతా జరిగి ఉంటుందని ముచ్చటించుకుంటున్నారు.బహుశా అందుకనేనేమో..మున్సిపల్ కార్యాలయంలో ప్రమాణస్వీకారం సమయంలోనే.. 'మీనా' వీరితో కలిసి రాలేదని గుసగుసలు వినిపించాయి.ఇది నిజమేనా.? మరి ఏది అసలు నిజం.? అని చర్చోపచర్చలు నడుస్తున్నాయి. ఇది ఎలా ఉందంటే.? సమాధానం తెలిసి కూడా చెప్పకపోతే నీ తల వేయి ముక్కలవుతుందని 'పట్టువదలని విక్రమార్కుడు' .. 'భేతాళుడి'తో అన్నట్టుంది..'చుక్కి బాబాయ్' క్రాస్ ఓటింగ్ కథ.! ఇక బిజెపి కథ కంచికేనా.!? గ్రూపు తగాదాలు .. లుకలుకలు..మెట్ పల్లిలో అందరూ లీడర్లే అని ఎంపీ అరవింద్ పట్టించుకోలేదా.? లేక ఇంకా ఎవరైనా 'బలమైన లీడర్'కు సంబంధించిన వారని 'ముద్ర' వేసి ఎదగనీయకుండా 'ఓడించి బానిసలు'గా చూసే యత్నంలో భాగమా.? అంటూ రాజకీయ విజ్ఞులు విశ్లేషిస్తున్నారు..చూడాలి మరి. ఏం జరుగుతుందో.!!







# స్నేహమంటే ఇదేరా!

- రిజర్వేషన్ 'ఎదురు దెబ్బ'ను అవకాశంగా మలిచుకున్న నాయకుడు
- 7వ వార్డు వివాదం మధ్య స్నేహబలం - వ్యూహంతో విజయం
- దుబాయ్ నుంచి పిలిపించి.. మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్‌గా గెలిపించుకున్న 'మిత్రుడు రాజేందర్'
- 'గెలిచిన శ్రీకాంత్ - గెలిపించుకున్న రాజేందర్' కలిసి సంయుక్తంగా వార్డు అభివృద్ధి చేస్తామని హామీ

కోరుట్ల మున్సిపాలిటీ ఎన్నికల్లో ఒక వింతైన ముచ్చట చర్చానీయాంశమైంది.! 'స్నేహమంటే..ఇదేరా.!' అని పలువురు మనసారా అభినందిస్తున్నారు.నామినేషన్ల సమయంలో..కోరుట్ల మున్సిపల్ 7వ వార్డు రిజర్వేషన్‌పై చెలరేగిన వివాదం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అప్పటికిప్పుడు తాము కోరుకున్నట్టు రిజర్వేషన్ మారేట్టు లేదని..అదే వివాదాన్ని అవకాశంగా మలుచుకుని నాయకత్వం ఎలా నిలబడాలో చూపిన ఉదాహరణగా 7వ వార్డు ఎన్నికల ఫలితం నిలిచింది. ఎస్టీ రిజర్వేషన్ కేటాయింపుపై బీసీ వర్గాల్లో అసంతృప్తి వ్యక్తమైనా, ఆ పరిస్థితుల్లోనూ వ్యూహాత్మక నిర్ణయంతో గెలుపు సాధించడం విశేషంగా మారింది.

- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)

## స్నేహబలం - నమ్మకానికి నిలువుటద్దం

అప్పుడే ఆయనకు తోచిన ఆలోచన మిత్రుడైన 'గుగులావత్ శ్రీకాంత్'ను రంగంలోకి దించడం. ఒకప్పుడు కోరుట్లలో బీజేవైఎం విభాగంలో చురుకుగా పనిచేసిన శ్రీకాంత్, ఉపాధి కోసం దుబాయ్ వెళ్లారు. ఆర్థికంగా నిలదొక్కుకునే ప్రయత్నంలో ఉన్న ఆయనను ప్రత్యేకంగా పిలిపించి, ఎస్టీ కోటా కింద నామినేషన్ వేయించారు. 'ఫ్లైట్ టికెట్' నుంచి 'ఎన్నికల ఖర్చుల' వరకు అన్నీ రాజేందరే భరించడమే కాకుండా, తన వ్యక్తిగత పరపతిని పూర్తిగా వినియోగించారు. ఇది రాజకీయాల్లో స్నేహబంధానికి నిదర్శనంగా నిలిచింది.!

## వివాదం నుంచి వ్యూహం వరకు..

రిజర్వేషన్ ప్రకటనతోనే 7వ వార్డులో రాజకీయ సమీకరణాలు మారిపోయాయి. బీసీ వర్గానికి చెందిన 'గుద్దేటి రాజేందర్' నాలుగైదేళ్లుగా కౌన్సిలర్ పోటీకి సిద్ధమవుతూ, వార్డు ప్రజలతో మమేకమై పనిచేస్తూ వచ్చారు. అయితే ఎస్టీ రిజర్వేషన్ కారణంగా ఆయన ప్రత్యక్షంగా పోటీ చేసే అవకాశాన్ని కోల్పోయారు. ఇది ఆయనకు రాజకీయంగా ఎదురుదెబ్బగా మారినా, అదే సమయంలో కొత్త మార్గం అన్వేషించే దిశగా అడుగు వేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## గెలిచిన శ్రీకాంత్.. గెలిపించిన రాజేందర్

ఎన్నికల పోరు గట్టిగానే సాగినా, చివరికి 556 ఓట్ల మెజారిటీతో శ్రీకాంత్ విజయం సాధించడం వార్డులో చర్చనీయాంశమైంది. ప్రజల మద్దతు, రాజేందర్ వ్యూహం, మిత్రబలం కలిసివచ్చిన ఫలితమే ఈ గెలుపు అని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. 'గెలిచిన శ్రీకాంత్ - గెలిపించిన రాజేందర్' అన్న నినాదం వార్డులో వినిపిస్తోంది.

## 7వ వార్డు అభివృద్ధే.. మా ఇద్దరి లక్ష్యం.!

విజయం అనంతరం ఇద్దరూ కలిసి 7వ వార్డును అభివృద్ధి పథంలో నడిపించేందుకు కట్టుబడి ఉంటామని ప్రజలకు హామీ ఇచ్చారు. రిజర్వేషన్ వివాదం కారణంగా మొదలైన రాజకీయ ఉద్రిక్తతలను పక్కనపెట్టి, అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ముందుకు సాగుతామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు.



# 'హాట్సాఫ్'.. నరేష్ భాయ్!

## మున్సిపల్ ఎన్నికల్లో ఓడినా..'ప్రజాసేవ' పైనే మక్కువ

### 22వ వార్డులో 'ఇందూరి శ్రీనివాస్' పాడె మోసిన మాజీ కౌన్సిలర్ మాడవేణి నరేష్

### విషాద సమయంలో ఓ 100 మందికి స్వయంగా వంట చేసి భోజనాల ఏర్పాటు



**నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య):** కోరుట్ల మున్సిపల్ ఎన్నికల్లో ఓడినా..'ప్రజాసేవ' పైనే మక్కువ చూపుతున్నారు మాజీ కౌన్సిలర్ మాడవేణి నరేష్.! ఆయన మనసులో ప్రజాసేవ అనే భావన మాత్రం ఎప్పుడూ మసకబారలేదు. రాజకీయ గెలుపోటములు తాత్కాలికమని, నిజమైన విజయం ప్రజల మనసుల్లో నిలిచే సేవలోనే ఉందని ఆయన జీవితంతోనే నిరూపిస్తున్నారు. ఎన్నికల ఫలితాలు ఏమైనా, ప్రజల బాధలు, సంతోషాలు తనవే అనే భావనతో ఎప్పుడూ ప్రజల మధ్యే ఉంటారు ఈ నిజమైన సేవకుడు.!





## 'పాడె' మోసిన మాజీ కౌన్సిలర్ మాడవేణి నరేష్

22వ వార్డు మాజీ కౌన్సిలర్ ఇందూరి శ్రీనివాస్ ఆకస్మిక మరణంతో ఆ వార్డు ప్రజలు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఆయన పాడె మోసి తన వంతు సామాజిక బాధ్యతను నిర్వర్తించారు. ప్రజలకు చేసిన సేవలు ఇప్పటికీ ప్రజల గుండెల్లో ఉన్నాయి. అలాంటి దుఃఖ సమయంలోనే మాడవేణి నరేష్ ముందుకు వచ్చి, ప్రజల బాధల్లో భాగస్వాములయ్యారు.

## విషాద సమయంలో ఓ 100 మందికి భోజనాల ఏర్పాటు

ఇందూరి శ్రీనివాస్ మరణ వార్త వినగానే, విషాదంతో కుంగిపోయిన బంధుమిత్రులతోపాటు. 22వ వార్డు ప్రజలకు అండగా నిలిచారు మాడవేణి నరేష్. తన ఇంట్లోనే స్వయంగా వండి, సుమారు 100 మందికి సరిపడే అన్నప్రసాదం సిద్ధం చేసి పంపించారు. దుఃఖ సమయంలో ఆహారం కూడా ఒక ఓదార్పుగా మారుతుందని తెలిసి,వారి ఆకలిని తీర్చడమే కాకుండా వారి మనసులను కూడా ఓదార్చారు. ఇది కేవలం భోజనం కాదు, ప్రేమ, గౌరవం, సానుభూతితో కూడిన నిజమైన సేవగా పలువురు ప్రశంసిస్తున్నారు.'నరేష్ భాయ్..' మీలాంటి నాయకులు మన సమాజానికి ఆదర్శం. ప్రజల గుండెల్లో నిలిచే నాయకుడు అంటే ఇలాగే ఉంటాడు. మరిన్ని సేవలు చేసే శక్తి, ఆరోగ్యం కలగాలని వార్డు ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

వాట్ ఈజ్ దిస్.?

'చుక్కీ బాబాయ్!?

( ..ఏందిదీ.. ఎందుకిలా చేశావ్.! )

మెట్‌పల్లి బీజేపీలో కలకలం

'పార్టీ ద్రోహి' అనే ఆరోపణలతో ఖట్టర్ కార్యకర్తల ఆవేదన

రూ.రెండున్నర కోట్లకు అమ్ముడు పోయాడని ఆరోపణ

కొన్నేళ్లు 'సోషల్మీడియా' చూడొద్దని.. రాజీనామా చేసి మళ్లీ పోటీ చేయాలని సూచన

విప్ జారీ, సస్పెన్షన్.. జిల్లా అధ్యక్షుడిపై దాడి.. పార్టీ ప్రక్షాళన కోరుతున్న కేడర్

నేటి సాక్షి, మెట్‌పల్లి (రాధారపు నర్సయ్య):

'వాట్ ఈజ్ దిస్ నాన్సెన్స్' 'చుక్కీ బాబాయ్'! ఇది నువ్వే నా? కరుడుగట్టిన కాషాయానికి బ్రాండ్ అంబాసిడర్‌వి.. ట్రెండ్ సెట్టర్‌వి.. నీ కంటి చూపుతో 'మెట్‌పల్లి' యంగ్ తరంగ్‌ని శాసించినోడివి.. ఛోటా–మోటా పోరగాండ్ల నుంచి మొదలుకొని, బడా స్థాయి నేతల వరకు నిన్ను తన సొంత చిన్నాన్నను పిలిచినట్టు 'చుక్కి బాబాయ్' అని ప్రేమగా.. ఆప్యాయంగా పిలుచుకుంటారు! బీజేపీలో ఓ మంచి కుటుంబ సభ్యుడసుంటి నేతవు.. నువ్ క్రాస్ ఓట్ వేసుడేందీ? నీ సొంత పార్టీకి 'కట్టప్పలా వెన్నుపోటు' పొడుసుడేందీ? సమజైపాడైతలేదు.! ఇదేదో.. నాకు దక్కనిది.. ఇంకెవ్వడికీ దక్కొద్దని చేసినవా ఏందీ? లేక నీ పార్టీ వాళ్లు 'సోషల్ మీడియా'లో నువ్వో రూ.50లక్షలు.. యాదగిరి సార్ రూ.50 లక్షలు.. డాక్టర్ రఘు సార్ రూ.50 లక్షలు తీసుకుని, ప్లానింగ్ ప్రకారమే లాస్ట్ మూమెంట్‌లో 'పిన్ని'తో కాంగ్రెస్‌కు 'చేయెత్తి' జై కొట్టించినవని 'బయట టాకు'.! నిజమేనా బాబాయ్? లేదా? మీ బీజేపీ వాళ్లే 'వాట్సాప్ గ్రూప్'లలో రూ.రెండున్నర కోట్లకు అమ్ముడు పోయాడని 'డిస్కస్' పెట్టిండ్రు.! ఇది నిజమా? ఏంది బాబాయ్.. ఒక్కసారిగా.. ఇంత పెద్ద బాంబు పేల్చినవ్? ఒక్కసారి నువ్వు.. మూడు సార్లు పిన్నిని 'కౌన్సిలర్'గా గెల్సినవ్.. గెలిపిచ్చినవ్.! ఇక నెక్స్ట్ టైం గెలిచి ఛైర్మన్ కాలేననుకుంటివా? అసలు ఛాన్స్ నీ దాకా రాదనుకుంటివా? నీవు బలపడితే 'ఎమ్మెల్యే' అంతటోడివి ఐతుంటివి.. అంత పెద్దగా మేమ్ ఊహించుకుంటే.. నువేందే.. సోషల్ మీడియాలో 'మీమ్' ఐపోతివీ? ఇదంతా.. పుసుక్కున మీ పార్టీలో కొందరు 'నువు గిచ్చినట్టు చేయి.. నేను నొచ్చినట్టు ఏడుస్తా'.. అన్నసుంటి గేమ్ ఐతే కాదు గదా? నిజం చెప్పు బాబాయ్.!?".. అంటూ కోరుట్ల నియోజకవర్గంలోని ప్రతీ సగటు బీజేపీ కార్యకర్త మనసులో మెదులుతున్న.. నోటి నుండి బూతుల రూపంలో కురుస్తున్న వర్షపు చినుకులసుంటి మాటలివి.

– కలకలం రేపుతోన్న మెసేజ్‌లు

కోరుట్ల నియోజకవర్గంలో బీజేపీ అంతర్గత వ్యవహారాలు తీవ్ర చర్చకు దారితీశాయి. పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించారనే ఆరోపణలతో 'చెట్లపల్లి సుఖేందర్ గౌడ్ అలియాస్ చుక్కి బాబాయ్'గా పిలువబడే ఖట్టర్ బిజెపి నేతపై హిందుత్వవాదులు, బీజేపీ కార్యకర్తలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు 30 ఏళ్ల పాటు ప్రజల్లో బీజేపీ భావజాలాన్ని బలంగా నిలబెట్టేందుకు శ్రమించిన పార్టీకి ఒక్క క్షణంలో నష్టం కలిగించారని ఆరోపిస్తూ సోషల్ మీడియా వేదికగా కుప్పలుతెప్పలుగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

కన్నతల్లి లాంటి పార్టీకి ద్రోహం'

మెట్‌పల్లి.. ఇబ్రహీంపట్నం.. మల్లాపూర్.. కోరుట్ల ప్రాంతాల్లో ప్రతి పార్టీ వారితో ఆప్యాయంగా కలిసిపోయి పాతికేళ్లుగా 'చుక్కిబాబాయ్'గా పిలిపించుకున్న నాయకుడు సుఖేందర్ ఇలాంటి నిర్ణయం తీసుకోవడం నమ్మశక్యంగా లేదని కార్యకర్తలు వాపోతున్నారు. ఇన్నేళ్లుగా సంపాదించుకున్న పేరుప్రతిష్ఠలు ఒక్కసారిగా కుప్పకూలిపోయాయని, ప్రజల్లో పరువు దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు కార్యకర్తలు ఆయన తక్షణమే కౌన్సిలర్ పదవికి రాజీనామా చేసి తిరిగి ప్రజాభిప్రాయాన్ని ఎదుర్కోవాలని సవాల్ విసురుతున్నారు.

'విప్' జారీ అయినప్పటికీ విరుద్ధ ఓటు.?

రాష్ట్ర అధ్యక్షుడు అప్పటికే విప్ జారీ చేశారని, పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా వ్యవహరించడం క్రమశిక్షణా విరుద్ధమని స్థానిక నాయకులు పేర్కొంటున్నారు. 'పైనుంచి పెద్దల అనుమతి లేకుండా ఇలాంటి చర్యలు జరగవు' అనే వాదన కూడా వినిపిస్తోంది. ఈ పరిణామాలపై అధిష్ఠానం స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని కేడర్ డిమాండ్ చేస్తోంది.

బీజేపీ జిల్లా అధ్యక్షుడిపై దాడి

బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబుపై జరిగిన 'కౌన్సిలర్లు–కార్యకర్తల' దాడి ఘటన కూడా వివాదానికి దారితీసింది. పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేసిన వారిపై కాకుండా, విషయాన్ని మళ్లించేందుకు దాడి జరిపించారని కొందరు ఆరోపిస్తున్నారు. దాడి చేసినవారు సంబంధిత నాయకుడి అనుచరులేనని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అయితే ఈ ఆరోపణలపై అధికారిక స్పష్టత రావాల్సి ఉంది.

– సస్పెన్షన్ డిమాండ్ – జీవితకాల నిషేధం కోరుతున్న వర్గం

సంబంధిత నాయకుడిపై కేవలం ఆరు సంవత్సరాల సస్పెన్షన్ సరిపోదని, జీవితకాల నిషేధం విధించాలని ఖట్టర్ కార్యకర్తలు కోరుతున్నారు. పార్టీకి, భావజాలానికి నష్టం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోకపోతే కేడర్ నమ్మకం దెబ్బతింటుందని హెచ్చరిస్తున్నారు.

డబ్బు రాజకీయాలా? సిద్ధాంతాల రాజకీయాలా?

డబ్బు ప్రలోభాలకు లోనై పార్టీకి అన్యాయం చేశారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. డబ్బు కోసం రాజకీయ నైతికతను పక్కన పెట్టడం వల్ల సమాజంలో గౌరవం కోల్పోతారని కార్యకర్తలు వ్యాఖ్యానిస్తున్నారు. 'ఆత్మాభిమానం, నీతి, నిజాయితీ ఉన్న నాయకుడికే బీజేపీలో స్థానం ఉంటుంది'అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

పార్టీ భవిష్యత్తుపై ఆందోళన.!

ఈ పరిణామాలు సాధారణ బీజేపీ అభిమానికి తీవ్ర నిరాశ కలిగిస్తున్నాయని పలువురు పేర్కొంటున్నారు. హిందూ సమాజం, పార్టీ భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రత్యర్థి పార్టీలకు ఇది ఆయుధంగా మారే అవకాశముందని, ప్రజల్లో చైతన్యం తీసుకురావడం కోసం మళ్లీ కృషి చేయాల్సిన అవసరం ఉందని కేడర్ భావిస్తోంది.

బీజేపీకి అత్యధిక వార్డులు.. కానీ ఛైర్మన్ పదవి కాంగ్రెస్‌కు.!

మెట్‌పల్లి మున్సిపాలిటీలో బీజేపీ 10 వార్డులు గెలిచింది (కాంగ్రెస్–6, బీఆర్ఎస్–6, ఇండిపెండెంట్లు–4). అయితే ఛైర్మన్ ఎన్నికల్లో పార్టీ విప్ జారీ అయినప్పటికీ, 18వ వార్డు కౌన్సిలర్ చెట్లపల్లి మీనా–సుఖేందర్ గౌడ్ కాంగ్రెస్ అభ్యర్థి మైలారపు లింబాద్రికి ఓటు వేసింది. దీంతో ఛైర్మన్ పదవి కాంగ్రెస్‌కు, వైస్ ఛైర్మన్‌గా కూడా కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నికయ్యారు. ఈ క్రాస్ వోటింగ్ వల్లే పార్టీకి పీఠం చేజారిందని కార్యకర్తలు ఆరోపిస్తున్నారు.

– విప్ జారీలో ఆలస్యం.. జిల్లా అధ్యక్షుడిపై దాడి

కౌన్సిలర్లు, కార్యకర్తలు జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబుపై విప్ పత్రాలు సకాలంలో జారీ చేయకపోవడం, నిర్లక్ష్యం చూపడం వల్లే ఇది జరిగిందని ఆరోపిస్తున్నారు. దీంతో ఆయన ఇంటిపై దాడి జరిగింది – ఫర్నిచర్ ధ్వంసం, గొంతు పట్టుకుని లాగడం, వాగ్వాదాలు, గొడవలు. పోలీసులు వచ్చి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. దాడి చేసినవారంతా సొంత పార్టీ కార్యకర్తలు, కౌన్సిలర్లే కావడం విశేషం.!

– హిందువుల పార్టీకి ద్రోహం.. 30 ఏళ్ల కష్టం నాశనం

బీజేపీ పార్టీ హిందువుల పార్టీ, హిందువుల పక్షాన కొట్లాడే పార్టీ అని ప్రజలకు అర్థమయ్యేలా చెప్పి, ఓట్ల రూపంలో రావడానికి దాదాపు 30 ఏండ్లు పట్టింది. దాన్ని ఒక్క క్షణంలో నాశనం చేశాడని.. కరుడుగట్టిన హిందుత్వవాదులు, ఖట్టర్ బీజేపీ కార్యకర్తలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోరుట్ల నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి పార్టీ వారితో ఆప్యాయంగా కలిసుంటూ 'చుక్కిబాబాయ్' అని ప్రేమతో పిలిపించుకునే వ్యక్తి ఇలా కన్నతల్లి లాంటి పార్టీకి ద్రోహం చేశాడంటే ఇప్పటికీ నమ్మలేకపోతున్నాం. ఇన్ని సంవత్సరాలుగా సంపాదించుకున్న పేరుప్రతిష్టలు ఒక్కసారిగా తప్పుడు నిర్ణయంతో పేకమేడలా కుప్పకూలిపోయాయి. దయచేసి కొన్నిరోజులు సోషల్ మీడియా చూడకండి.. నిన్నటిదాకా ప్రేమతో పిలిచిన నోటితోనే ఇప్పుడు నోటికొచ్చినట్లు దుమ్మెత్తిపోస్తున్నారు.. మీరు భరించలేరు.! రాష్ట్రవ్యాప్తంగా మీ పరువు సర్వనాశనమైంది. జీవితకాలంలో తిరిగి ఎవరూ నమ్మరని సోషల్ మీడియాలో 'మీమ్స్' ద్వారా వైరలవుతున్నాయి.

– అధిష్టానం చర్యలు.. జీవితకాల సస్పెన్షన్ డిమాండ్.!

పార్టీ అధిష్టానం చెట్లపల్లి మీనా, ఆమె భర్త చెట్లపల్లి సుఖేందర్ గౌడ్‌లను 6 ఏళ్ల సస్పెన్షన్‌కు గురిచేసింది. అయితే కార్యకర్తలు ఇది సరిపోదని, జీవితకాల సస్పెన్షన్ కావాలని డిమాండ్ చేస్తున్నారు. ఇది ఒకరి పని కాదు.. పైనుంచి పెద్దలు చెప్పకుండా ఏమీ జరగదు. మేకవన్నె తోడేళ్లు ఇంకా చాలమంది ఉన్నారు మెట్‌పల్లి బీజేపీలో.. ఫస్ట్ పార్టీని ప్రక్షాళన చేయండి అధిష్టానం పెద్దలూ.. అంటూ ఆ మెసేజ్ లు పెడుతున్నారు. పార్టీకి అన్యాయం చేసింది ఒకడు.. ఆ ఒక్కడే జిల్లా అధ్యక్షుడు యాదగిరిపై దాడి చేపించి విషయాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశాడని.. దాడి చేసినవారు అందరూ అతనికి సంబంధించిన అనుచరులే అంటూ ఆ మెసేజ్ ల్లో ఆరోపిస్తున్నారు. నిజంగా దాడి చేయాలంటే పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేసిన వారి ఇంటిమీదికి వెళ్లాలి కదా..? సీన్ రివర్స్ చేశారని అనుమానం వ్యక్తం చేసారు.

పార్టీ భవిష్యత్తు, హిందూ సమాజంపై భయాందోళన.!

ఈ ఘటనలతో నమ్మకమే నమ్మకం మీద చచ్చిపోతుంది. రాజకీయం అంటేనే విరక్తి కలుగుతుంది. ఏమైపోతుంది ఈ హిందూ సమాజం.. రానున్న రోజుల్లో బీజేపికి ఏమైపోతుందో భయమేస్తోంది. ఎదురు పార్టీ వాళ్లు సంకలు కొట్టుకుంటూ సంబరపడిపోతున్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి చాలా యుగం పట్టొచ్చు. డబ్బు కోసం ఈ నాటకం.. డబ్బు చివరికి అదోగతి పాలు చేసింది. వార్డు వార్డు సభ్యులు మీకు విలువ లేకుండా చేశారు. నమ్ముకున్న ఓటర్లు విశ్వాసం కోల్పోయారు. సమాజంలో గౌరవ మర్యాద తెలుపుతుంది.. మార్చుకున్నా ఎక్కడా విలువ దక్కదు. నిజాయితీగా పనిచేసే నాయకుడికే పేరు, విజయం, ప్రజల గుండెల్లో స్థానం ఉంటుంది. ఆత్మాభిమానం చంపుకొని పార్టీ భావజాలాన్ని, దేశభక్తిని, నీతి నిజాయితీగా ఉన్నవారికే బీజేపీలో స్థానం ఉంటుంది. లేకుండా ఇలాంటి పనులు జరుగుతున్నాయి. ఈ ఘటన తెలంగాణ బీజేపీలో అంతర్గత విభేదాలను బయటపెట్టింది. అధిష్టానం ఎలాంటి కఠిన చర్యలు తీసుకుంటుందో ఇప్పుడు చూడాలి

టోటల్ ఉదంతం వెనుక..'పొన్నం' స్కెచ్.?

కాంగ్రెస్ పార్టీ ఛైర్మన్ అభ్యర్థి 'మైలారపు లింబాద్రి'కి.. అనూహ్యంగా 'క్రాస్ ఓటు' వేసింది 'బిజెపి కౌన్సిలర్ 'చెట్లపల్లి మీనా–సుఖేందర్ గౌడ్' అయినప్పటికీ.. వేయించింది మాత్రం మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్..ఆదేశాలిచ్చింది టి–పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్..మధు యాష్కి గౌడ్ ల లాబీయింగ్ అయ్యుంటుందని మెట్ పల్లి.. కోరుట్ల మున్సిపల్ ప్రజలు ముచ్చటించుకుంటున్నారు.ఎందుకంటే వీళ్లందరూ 'గౌడ్'లు కాబట్టి.! అని అనుకుంటున్నారు.ప్రభాకర్ గౌడ్ శాసించాడు.. సుఖేందర్ గౌడ్ పాటించాడని 'బయట టాకు'.! అంతెందుకు ఇదంతా ముందునుంచే జరుగుతున్న 'స్కెచ్' లాగుందనీ..'ఛైర్ పర్సన్' అభ్యర్థి ధర్మపురి స్వరూప–వేణుగోపాల్ ను అనుకున్నందునే..తనను వ్యూహాత్మకంగా పక్కనబెట్టినందునే ఇదంతా జరిగి ఉంటుందని ముచ్చటించుకుంటున్నారు.బహుశా అందుకనేనేమో..మున్సిపల్ కార్యాలయంలో ప్రమాణస్వీకారం సమయంలోనే..'మీనా' వీరితో కలిసి రాలేదని గుసగుసలు వినిపించాయి.ఇది నిజమేనా.? మరి ఏది అసలు నిజం.? అని చర్చోపచర్చలు నడుస్తున్నాయి. ఇది ఎలా ఉందంటే.? సమాధానం తెలిసి కూడా చెప్పకపోతే నీ తల వేయి ముక్కలవుతుందని 'పట్టువదలని విక్రమార్కుడు' .. 'భేతాళుడి'తో అన్నట్టుంది..'చుక్కి బాబాయ్' క్రాస్ ఓటింగ్ కథ.! ఇక బిజెపి కథ కంచికేనా.!? గ్రూపు తగాదాలు .. లుకలుకలు..మెట్ పల్లిలో అందరూ లీడర్లే అని ఎంపీ అరవింద్ పట్టించుకోలేదా.? లేక ఇంకా ఎవరైనా 'బలమైన లీడర్'కు సంబంధించిన వారని 'ముద్ర' వేసి ఎదగనీయకుండా 'ఓడించి బానిసలు'గా చూసే యత్నంలో భాగమా.? అంటూ రాజకీయ విజ్ఞులు విశ్లేషిస్తున్నారు..చూడాలి మరి. ఏం జరుగుతుందో.!!